# సీమ వార్త

తెలుగు దినపత్రిక

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

పేజీలు : 4 మంగళవారం 3 మార్చి 2026


## పల్లె ల పరిశుభ్రతకై.... "పల్లె" పిలుపు..!!

.....కప్పలబండలో స్వచ్ఛ రథాన్ని ప్రారంభించిన మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలి

.....ఇళ్లల్లో ఉన్న చెత్తను తొలగించి కొత్తదనాన్ని రూపొందించేందుకే స్వచ్ఛ రథం వాహనం ఏర్పాటు.లి

జిల్లా బ్యూరో పుట్టపర్తి మార్చి02 (సీమవార్త) :-



గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి సూచించారు. పుట్టపర్తి మండలం కప్పలబండలో గ్రామంలో పంచాయతీ అధికారులు సోమవారం ఏర్పాటు చేసిన స్వచ్ఛ రథాన్ని మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె మాట్లాడుతూ ,ప్రతి ఇంటిలో ఉన్న చెత్తను తొలగించి కొత్త ధనాన్ని రూపొందించాలని కోరారు.గ్రామాల్లో చెత్తా చెదారం,పాత పేపర్లు, ప్లాస్టిక్ వస్తువులు, ఎక్కడంటే అక్కడ వృథాగా పడేయకుండా గ్రామంలో స్వచ్ఛ రథం వాహనం ద్వారా వీటిని సేకరించేలా గ్రామీణ పంచాయతీ రాజ్ అధికారులు మంచి కార్యక్రమాన్ని రూపొందించారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని గ్రామాల్లో ఉన్న ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి సూచించారు. ఇంటిలో ఉన్న వృథా వస్తువులను ఈ వాహనం ద్వారా సేకరించి ఇంటికి ఉపయోగపడే నిత్యవసర సరుకులు పొందే విధంగా ప్రభుత్వం పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎంతో మంచి కార్యక్రమమని పేర్కొన్నారు. గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ విజయ్ కుమార్, కప్పలబండ సర్పంచ్ తలారి చిన్న పెద్దన్న, మాజీ సర్పంచ్ చంద్రశేఖర్, ఎంపీటీసీ మధురిమ, ఎంపీడీవో నాగేశ్వర్రెడ్డి , ఈవోఆర్డీ ఇందిరాబాల ,టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, పిఎసిఎస్ చైర్మన్ శ్రీరామ్ రెడ్డి, కప్పలబండ టిడిపి నాయకులు శ్రీనివాసులు,మురళి ,నారాయణస్వామి, ముద్దపాటి రవి, పంచాయతీ కార్యదర్శి గణేష్ ,కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## 3 కోట్లతో హాస్టళ్లకు

# కొత్త శోభ!

కూటమి ప్రభుత్వంలో విద్య కు పెద్ద పీట.. మంత్రి సవితమ్మ.

కేజీబీవి జూనియర్ కళాశాల అదనపు భవన నిర్మాణానికి 1.60 కోట్ల నిధులతో భూమిపూజ చేసిన మంత్రి.

వైసీపీ ప్రభుత్వం 'నాడు-నేడు' పేరుతో దోపిడీ చేసిందన్న మంత్రి.



సోమందేపల్లి, మార్చి 2, సీమ వార్త

మండలంలోని పాపిరెడ్డిపల్లి నందు కేజీవీబీ కళాశాలలో జూనియర్ కళాశాల అదనపు భవన నిర్మాణానికి రూ.1 కోటి 60 లక్షల నిధులతో మంత్రి సవితమ్మ భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. కరాటేలో జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన రాంపురం ఎంజెపి స్కూల్‌కు చెందిన ఆరుగురు విద్యార్థులను ప్రశంసాపత్రాలు, నగదు బహుమతులతో సత్కరించారు. అనంతరం హాస్టల్ వంటగది, తాగునీటి ఆర్వో ప్లాంట్లు, స్టాక్ రిజిస్టర్లను మంత్రి పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని హాస్టల్ నిర్వాహకులకు ఆదేశించారు. భోజనంలో ఎలాంటి నిర్లక్ష్యం జరిగినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పాత్రికేయులతో మంత్రి మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం విద్యకు పెద్దపీట వేస్తోందన్నారు. హాస్టళ్లలో ఉన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కార చర్యలు చేపట్టినట్లు తెలిపారు. విద్యాశాఖ మంత్రి దృష్టికి సమస్యలను తీసుకెళ్లగా రూ.1.60 కోట్ల నిధులుమంజూరయ్యాయని వెల్లడించారు.అదేవిధంగా గోరంట్ల కేజీవీపీ డార్మెటరీ నిర్మాణానికి రూ.1 కోటి 60 లక్షలతో పనులు జరుగుతున్నాయన్నారు.రొద్దం కేజీవీపీకి రూ.69 లక్షలు, సోమందేపల్లి కేజీవీపీకి రూ.1 కోటి 60 లక్షలు కేటాయించామన్నారు. సోమందేపల్లి మండలంలోని టైప్-4 ల్యాబ్‌లు మరియు గదుల నిర్మాణానికి రూ.65 లక్షలతో పూర్తి చేశామన్నారు. సత్యసాయి జిల్లా వ్యాప్తంగా రూ.3 కోట్లతో బీసీ హాస్టళ్ల మరమ్మత్తులు చేపట్టాము. గోరంట్ల ఎస్టీ హాస్టల్‌కు రూ.23 లక్షలు, పెనుకొండ ఎస్టీ హాస్టల్‌కు రూ.26 లక్షలతో మరమ్మత్తు పనులు పూర్తి చేశామని,డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ - మిగతా3లో



## పల్లెల్లో వీధులన్నీ...

# సిమెంటు రోడ్ల మయం..!!

.....నిర్దేశించిన సమయానికి నాణ్యతగా రోడ్ల నిర్మాణం జరగాలి

.....అధికారులు, కాంట్రాక్టర్లకు ఎమ్మెల్యే పరిటాల సునీత సూచన

....నసనకోటలో నిర్మిస్తున్న సీసీ రోడ్లను పరిశీలించిన ఎమ్మెల్యే సునీత

.....ఇంకా అవసరమైన చోట్ల రోడ్ల నిర్మాణాలు జరుగుతాయన్న సునీత





రామగిరి మార్చి 2 సీమ వార్త.

నిర్దేశించిన సమయానికి నాణ్యతగా రోడ్ల నిర్మాణం జరగాలని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. రామగిరి మండలం నసనకోట గ్రామంలో రూ.55లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్లను ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు. రోడ్లు నాణ్యతగా నిర్మిస్తున్నారా లేదా అన్నది ఆరా తీశారు. ఇంకా మండల పరిధిలో ఎక్కడెక్కడ రోడ్లు అవసరం అన్నది అధికారులు, టీడీపీ నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటికే ప్రారంభించిన అభివృద్ధి పనులన్నీ వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడా పనుల్లో ఆలస్యం ఉండకూదన్నారు. కొత్త రోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి నిధులు మంజూరవుతాయని.. మండల పరిధిలో పలు చోట్ల జరగాల్సిన అభివృద్ధి పనుల గురించి కూడా సంబంధిత మంత్రుల దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈ 20నెలల్లోనే అభివృద్ధి పనులు మండలంలో జరిగాయని ఎమ్మెల్యే సునీత అన్నారు.

## రెవెన్యూ వ్యవస్థ బలోపేతమే లక్ష్యం

.... రెవిన్యూ సమస్యల పరిష్కారంలో సత్యసాయి జిల్లా రెండవ స్థానంలో ఉంది.

... 22ఏ, చుక్కల భూముల పరిష్కారం కోసం స్పెషల్ డ్రైవ్.

.... రెవిన్యూ అధికారుల సదస్సు లో....జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

పుట్టపర్తి మార్చి 2 సీమ వార్త.





శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టరేట్‌లో పిజిఆర్ఎస్ హాల్ లో జిల్లా కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో "రెవెన్యూ అధికారుల సదస్సు" ఘనంగా నిర్వహించబడింది. జిల్లాలోని ఆర్డిఓ లు, తాసిల్దారు లు మరియు సర్వేయర్లతో నిర్వహించిన ఈ సమావేశంలో పాలనను మరింత ప్రజలకు చేరువ చేసేందుకు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రభుత్వ సేవలపై ప్రజల్లో ఉన్న సానుకూలతలో మన జిల్లా రాష్ట్రంలోనే రెండవ స్థానం సాధించినందుకు కలెక్టర్ హర్షం వ్యక్తం చేస్తూ, మొదటి స్థానమే లక్ష్యంగా పనిచేయాలని అధికారులను కోరారు. క్షేత్రస్థాయిలో సాంకేతిక సమస్యలను పరిష్కరించి, రీ-సర్వే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులకు తప్పుల్లేని పట్టాదారు పాస్ పుస్తకాలను అందజేయడమే ప్రాధాన్యతగా పెట్టుకోవాలని స్పష్టం చేశారు. 22ఏ, చుక్కల భూములు, మరియు సరిహద్దు వివాదాల (ఖీ-ాఅఅవ) పరిష్కారానికి 'స్పెషల్ డ్రైవ్' నిర్వహించాలని అధికారులకు సూచించారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. వాట్సాప్ గవర్నెన్స్ (9552300009): ప్రభుత్వం ప్రవేశపెట్టిన వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 950కి పైగా సేవలను ప్రజలు ఇంటి నుంచే పొందేలా విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా సంయుక్త భూ కమతాల విభజనపై గ్రామాల్లో దండోరా వేయించి అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమం లో జాయింట్ కలెక్టర్ ఎం మౌర్య భరద్వాజ్,డిఆర్ఓ విజయసారధి, ఎస్డీసీ సూర్యనారాయణ రెడ్డి, ఆర్డీఓలు సువర్ణ, శర్మ, ఆనంద్, రామసుబ్బయ్య, ఎడి రీసర్వే విజయశాంతి, తహాశీల్దార్లు, మండల సర్వేయర్లు,రెవెన్యూ శిబ్బంధి పాల్గొన్నారు

## కాలేజ్ గ్రౌండ్ ప్రహరీ గోడ

# మరమ్మత్తు, కొత్త గేటు ఏర్పాటు పై పరిశీలన.

- మున్సిపల్ కమిషనర్ తో కలిసి చర్చించిన హరీష్ బాబు.
- క్రీడా ప్రాంగణాన్ని ప్రజలకు మరింత ఉపయోగకరంగా తీర్చిదిద్దే దిశగా చర్యలు.
- వాకింగ్, క్రీడలకు అనువుగా కాలేజ్ గ్రౌండ్ ఆధునికీకరణ.
- చర్యలు చేపట్టబోతున్న మున్సిపల్ అధికారులు.
- పర్యవేక్షణ జరుగుతున్న మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ కె.హరీష్ బాబు.

**ధర్మవరం మార్చి 02, సీమ వార్త :** ధర్మవరం పట్టణంలో పట్టణ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తున్న ధర్మవరం ప్రభుత్వ కాలేజ్ గ్రౌండ్ పరిసరాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యక్ష చర్యలు ప్రారంభమయ్యాయని, ఈ నేపథ్యంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్చార్జి హరీష్ బాబు, మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య తో కలిసి గ్రౌండ్ ప్రాంతాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. పరిశీలనలో భాగంగా గ్రౌండ్ ప్రహరీ గోడ పలు చోట్ల దెబ్బతిన్నట్లు గుర్తించి, వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని ఆయన అధికారులను కోరారు. అలాగే గ్రౌండ్ పరిసరాల్లో చెత్త చెదారం పేరుకుపోకుండా మున్సిపల్ సిబ్బంది క్రమం తప్పకుండా శుభ్రత చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా గ్రౌండ్ నుండి పిఆర్టి సర్కిల్ వైపు వెళ్లే ప్రాంతంలో సరైన ప్రవేశ ద్వారం లేకపోవడం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, అక్కడ ప్రహరీ గోడకు నూతన గేటు ఏర్పాటు చేయాలని కమిషనర్‌ను కోరారు. ప్రజలకు సౌకర్యవంతమైన రాకపోకలు, భద్రతా ప్రమాణాల మెరుగుదల, పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం అత్యంత ముఖ్యమని ఆయన స్పష్టం చేశారు. పట్టణ ప్రజల దైనందిన జీవితంలో ఈ కాలేజ్ గ్రౌండ్ కీలక పాత్ర పోషిస్తోంది. ఇక్కడ క్రికెట్, హాకీ, బాస్కెట్‌బాల్ వంటి పలు క్రీడలు నిర్వహించబడుతున్నాయి. అదేవిధంగా ప్రతి రోజు ఉదయం, సాయంత్రం పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో వాకింగ్‌కు ఈ ప్రదేశాన్ని వినియోగిస్తున్నారు. అందువల్ల ఈ ప్రాంగణాన్ని సురక్షితంగా, పరిశుభ్రంగా, ప్రజలకు మరింత



అనుకూలంగా తీర్చిదిద్దడం అత్యవసరమని హరీష్ బాబు పేర్కొన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అన్ని పనులను అత్యవసరంగా పూర్తి చేయాలని అధికారులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది డీ. ఈ, ఏ.ఈ లు హాకీ టోర్నమెంట్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# హ్యాట్సాఫ్ టు కొండబోయిన సతీష్

పాత్రికేయులకు హెల్మెట్ల పంపిణీ పై డిఎస్పి ప్రశంసలు

ఓబులదేవరచెరువు (మార్చి3)సీమవార్త: విధుల్లో భాగంగా నిత్యం ద్విచక్ర వాహనంలో తిరిగే పాత్రికేయులకు హెల్మెట్ల పంపిణీ పై డిఎస్పి విజయ్ కుమార్ కొండబోయిన సతీష్ పై ప్రశంసలు కురిపించారు. స్థానిక పోలీస్ స్టేషన్లో సోమవారం పాత్రికేయులకు ఉచితంగా హెల్మెట్ల పంపిణీ కార్యక్రమం ఎస్సై మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్య అతిథులుగా డిఎస్పి విజయ్ కుమార్, సీఐ శ్రీనివాసులు జనసేన పార్టీ జిల్లా ఇన్చార్జ్ పత్తి చంద్రశేఖర్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిఎస్పి విజయ్ కుమార్ మాట్లాడుతూ.... పాత్రికేయులకు హెల్మెట్లు అందిస్తున్న కొండబోయిన సతీష్ ఆలోచన చాలా బాగుంది అన్నారు. విధులలో భాగంగా పాత్రికేయులు ద్విచక్ర వాహనాల్లో తిరుగుతూ



ఉంటారని.... తమ ప్రాణాలు,కుటుంబ బాధ్యతలను కూడా పక్కనపెట్టి సేవలందిస్తున్న పాత్రికేయులందరూ ప్రమాదాల బారిన పడకుండా ఉండడానికి హెల్మెట్లు అందించడం ఎంతో గొప్ప విషయం అన్నారు.ప్రతి ఒక్కరూ హెల్మెట్ వాడితే ప్రమాదాల బారిన పడకుండా వారిని వారు కాపాడుకోవడమే కాకుండా వారి కుటుంబాలు సైతం సురక్షితంగా ఉంటాయన్నారు.హెల్మెట్ల పంపిణీ పై శ్రీ శ్రీనివాసులు ఎస్ఐ మల్లికార్జున రెడ్డి లో మాట్లాడుతూ హెల్మెట్ వాడితే వారితోపాటు వారి కుటుంబాలు కూడా ఎంతో సంతోషంగా జీవిస్తాయన్నారు. అనంతరం హెల్మెట్లు ధరించి డిఎస్పి సీఐ ఎస్ఐ లతోపాటు పాత్రికేయులు ప్రధాన రహదారిపై పోలీస్ స్టేషన్ నుంచి వైయస్సార్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి ప్రజలకు ఆదర్శంగా నిలిచారు.ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసు సిబ్బందితోపాటు పలువురు యువకులు పాల్గొని అందరిలో హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పించారు.

## వాహనం విరాళంగా ఇచ్చిన జనసేన పార్టీ

# రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి.

**ధర్మవరం మార్చి 02,సీమ వార్త ;** ధర్మవరం మండల పరిధిలోని రేగాటిపల్లి గ్రామంలో చెత్త సేకరణలో వాహనం లేక ఇబ్బందులు ఉన్న కారణంగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి దృష్టికి రాగా, స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర లక్ష్యంగా తనవంతుగా చెత్త సేకరణకు అవసరమైన ఆటో వాహనాన్ని విరాళంగా వారు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమములో భాగంగా ఈ వాహనం చెత్తను డోర్ టు డోర్ వెళ్లి తీసుకొని రావడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. గతంలో ట్రై సైకిల్ వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయి అన్న సమస్యను దృష్టిలో పెట్టుకొని ఈ వాహనాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు. తన సొంత నిధులుతో ఈ వాహనాన్ని చెత్త సేకరణ కొరకు ప్రత్యేక




ఆటో ఇవ్వడం జరిగిందని తెలిపారు. తదుపరి పంచాయతీ కార్యదర్శి శివ భాస్కర్, సచివాలయ సిబ్బంది చిరకం మధుసూదన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.



వారు మాట్లాడుతూ, ఈ చెత్త సేకరణ ఆటో వల్ల రేగాటిపల్లిలో శుభ్రత మరింత మెరుగుపడుతుందని వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు, జనసేన పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విశేష అలంకరణతో మన్మధోత్సవ వేడుకలు

**ధర్మవరం రూరల్ మార్చి 2 (సీమవార్త):**



పట్టణంలోని సాలే వీధిలో మన్మధోత్సవ వేడుకలు మార్చి 1వ తేదీ నుండి మూడవ తేదీ వరకు మూడు రోజులపాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని అధ్యక్షులు గిర్రాజు పద్మనాభం, ఉపాధ్యక్షులు జాగంటి కృష్ణమూర్తి, మల్లక రాఘవ, గిర్రాజు నాగరాజు, కార్యదర్శులు డి.ఎస్ ఆనంద్, దడే కుల్లాయప్ప, నాగార్జున తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 94 సంవత్సరాలుగా ఈ వేడుకలను జరుపుతున్నామని తెలిపారు. రెండవ రోజు మన్మధ విగ్రహాలకు పట్టు వస్త్రాలతో చేసిన అలంకరణ భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంది. మన్మధ ఉత్సవ విగ్రహాలకు అలంకరణను చీరసాగరం హరి ,మల్లక పాపన్న నిర్వహించారని, విగ్రహాలకు వస్త్ర దాతలుగా మహారాణి టెక్స్టైల్స్ అంజుమన్ సెంటర్ ధర్మవరం వారు వహించారని తెలిపారు. కమిటీ అనుమతితోనే వేషములు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు రుద్ర బాలకృష్ణ జుజారు శేషు, కోటం దేవానంద్ ,బాలారెడ్డి, చంద్ర తోపాటు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# డి టీ పల్లి లో ఉచిత వైద్య శిబిరం...

**తనకల్లు, మర్చి 2 సీమవార్త న్యూస్.. :** తనకల్లు మండల పరిధిలోని డి టీ పల్లి పంచాయతీ కార్యాలయం వద్ద కదిరి నియోజకవర్గం శాసన సభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు టీడీపీ యువ నాయకులు షేక్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో శ్రీ రమాదేవి సువర్ స్పెషలిటీ హస్పెటల్ తిరుపతి వారి నిర్వహణలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగాటీడీపీ యువ నాయుకులుషేక్ మహబూబ్ బాషా మాట్లాడుతూ మారు మూల ప్రాంతమైన మా గ్రామములో అనేక మంది అనేక సమస్యలతో బాధపసుతున్నారు అని శ్రీ రమాదేవి సూపర్ స్పెషలిటీ హస్పెటల్ తిరుపతి వారి దృష్టి కి తీసుకెళ్లగా వెంటనే వారు స్పందించి మా గ్రామములో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి, దాదాపు 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేశారు.దీర్ఘ కాలిక వ్యాధులతో బాధ పడుతున్న వారిని గుర్తించి వారికి ఉచితంగా తిరుపతి ఆసుపత్రి కి తీసుకెళ్లి యన్ టీ




ఆర్ ఆరోగ్య శ్రీ పథకం కింద ఉచిత వైద్యం నిర్వహించి పంపిస్తారు అని అన్నారు. ఇటువంటి గొప్ప అవకాశం కల్పించినందుకు గ్రామప్రజలు తరుపున హస్పెటల్ సిబ్బందికి ధన్యవాదములు తెలియసి హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో తెలుగుయువత నాయకులు షేక్ మహబూబ్ బాషా, సీనియర్ నాయకులు కందికట్ల వెంకటేశ్వర్లు, తొట్లి నారాయణ రెడ్డి, సుబ్బి రెడ్డి, తొట్లి పురుషోత్తం రెడ్డి, తొట్లి ప్రకాష్ రెడ్డి, గోపాల్ రెడ్డి, మస్తాన్, అమర మరియు ప్రజలు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు

## హోలీ కానుకగా గిరిజన మహిళలకు... నిమ్మల శ్రీధర్ చీరలు పంపిణీ.

.... ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్న నిమ్మల శ్రీధర్.



**గోరంట్ల మార్చి 2 సీమ వార్త:** గిరిజనులు అతి పవిత్రంగా చేసుకొనే హోలీ పండుగను పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ మండల సీనియర్ నాయకులు, నిత్యశ్రీ జ్యువెలరీ యజమాని నిమ్మల శ్రీధర్ గిరిజన మహిళలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఉచితంగా చీరలు పంపిణీ చేసి తన మానవత్వాన్ని, గిరిజనుల పై ఉన్న మమకారాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం పట్టణంలోని తన నివాసం వద్ద గిరిజన తండా ఆడపడుచులకు హోలీ పండుగ సందర్భంగా చీరలు పంపిణీ చేసి పండుగ ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో కురుబ మహేంద్ర, మామిడికాయల హరిప్రసాద్, రోహిత్ (క్లస్టర్ ఇంచార్జ్), సుబహాన్ (యూనిట్ ఇంచార్జ్), చింతకాయల నాగేంద్రలి తదీతరులు పాల్గొన్నారు.

## బెత్తంతోపాటు.... బ్యాటుతోను ప్రావీణ్యం చూపించారు శభాష్.

... స్టేట్ టోర్నీ క్రికెట్ విజేత నీలం అశోకుని సన్మానించిన ప్రముఖులు.



**గోరంట్ల మార్చి 2 సీమ వార్త.** రాష్ట్రస్థాయి లిప్ 2026 ఉపాధ్యాయ క్రికెట్ టోర్నమెంట్ నందు మొట్టమొదటి టోర్నీ విజేతలుగా నిలిచిన సత్యసాయి జిల్లా ఉపాధ్యాయ క్రికెట్ జట్టు సభ్యులందరికి ధర్మవరం సిఐ నాగేంద్ర, మండల విద్యాశాఖ అధికారులు రాజేశ్వరి , గోపాల్ నాయక్, ఎస్జీఎఫ్ సెక్రటరీ లక్ష్మీనారాయణ మరియు ధర్మవరం మండల ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో ఘనమైన సన్మానం దక్కింది. జట్టు సభ్యులందరికీ జ్ఞాపికతో పాటు, మెడల్, శాలువా , పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ క్రీడాకారులకు ఎప్పుడు వయసు అడ్డంకి కాదని , టీం సభ్యులందరూ కలిసికట్టుగా పోరాడిన తీరు అద్భుతమని తెలియజేస్తూ పాఠశాల స్థాయిలో విద్యార్థులను క్రీడల్లో రాణించే విధంగా ప్రోత్సహించాలని కోరారు. ఇందులో భాగంగా గోరంట్ల మండలం పాలసముద్రం ఆదర్శ పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీలం అశోక్ క్రీడా ప్రదర్శనను వక్తలందరూ కొనియాడారు. రాబోయే సంవత్సరంలో కూడా ఇదే విధమైన క్రీడా ప్రదర్శన చేసి జట్టును విజయపథంలో నిలపాలని, సత్యసాయి జిల్లా పేరును వచ్చే సంవత్సరం కూడా రాష్ట్రం మొత్తం మాట్లాడుకునేలా చేయాలని వక్తలు కోరారు.ఈ కార్యక్రమంలో ఏపీ సీపీఎస్ ఈఏ వ్యవస్థాపకులు పాలెల రామాంజనేయులు యాదవ్ మరియు జట్టు సభ్యులతోపాటు ధర్మవరం మండలం ఉపాధ్యాయులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

## ఉల్లాస్ అక్షర ఆంధ్ర కార్యక్రమం పై ప్రీ ఫైనల్ పరీక్షలు



**అమరాపురం మార్చి 2 సీమవార్త:** అమరాపురం మండల కేంద్రంలోని స్థానిక హేమ మండల సమాఖ్య కార్యాలయంలో ఉల్లాస్ అక్షరాంధ్ర పై వాలంటీర్లకు యానిమేటర్లకు ఈనెల 4వ తేదీన అక్షర అభ్యాసకులకు నిర్వహించే ప్రీ ఫైనల్ పరీక్షలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో రామారావు అక్షరాంధ్ర డివిజన్ సూపర్వైజర్ వరప్రసాద్, ఐకెపి ఎపిఎం ముత్యాలప్ప, సిసి భాస్కర్ నాగరాజు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో 15 సంవత్సరాలు వయస్సు నుండి పైబడిన వయోజనాలకు అక్షరాంధ్రపై వయోజనులకు అక్షరాభ్యాసాన్ని నేర్పించడమే మరియు విద్యాభ్యాసాన్ని రాయడం చదవడం తదితర వాటిని నేర్పించడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశమని తెలియజేశారు అదేవిధంగా మార్చి 15వ తేదీన సంబంధిత సచివాలయాల్లో మండల వ్యాప్తంగా 1610 మంది డి ఆర్ డి ఏ మహిళా సంఘాల సభ్యులు ,300 మంది ఉపాధి హామీ శ్రామికులు మొత్తం 1910 మంది సభ్యులకు 191 మంది వాలంటర్ల ఆధ్వర్యంలో ఉలాసక్షరాంధ్ర కార్యక్రమం పై పరీక్షలను నిర్వహించనున్నట్లు డివిజన్ సూపర్వైజర్ వరప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం ముత్యాలప్ప సీసీలు భాస్కర్, వీరేష్, నాగరాజు, గోపాల్ , అకౌంటెంట్లు వరలక్ష్మి, కెంచమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సంఘం ఉపాధ్యక్షులు గా ఈరన్న ఏకగ్రీవ ఎన్నిక

**మడకశిర మార్చి 2 సీమ వార్త** :అఖిలభారత యాదవ సంఘం నియోజకవర్గ యాదవ సంఘం ఉపాధ్యక్షులుగా బళ్లాకట్ట ఈరన్న ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పట్టణంలోని యాదవ్ కళ్యాణమండపంలో జరిగిన ఈ సమావేశంలో గుడిబండ మండలం బల్లె కట్ట ఈరన్నను ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గుండుమల రాధాకృష్ణ, జి సన్నతిమప్ప, మదన కొండప్ప, కెన్ చు యాదవ్, నాగరాజు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులలో నైపుణ్యం పెంచే విధంగా సైన్స్ ఎగ్జిబిషన్- సాధన స్కూల్ యాజమాన్యం







**ధర్మవరం రూరల్ ఫిబ్రవరి 28 (సీమవార్త):** విద్యార్థులలో సృజనాత్మకత నైపుణ్యం ఉండాలి అంటే సైన్స్ ఎగ్జిబిషన్లు ఎంతో ప్రాముఖ్యత చాటుకుంటాయని సాధన స్కూల్ యాజమాన్యం వారు తెలిపారు.పట్టణంలోని సంత మార్కెట్ నందు గల సాధన స్కూల్లో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సాధన స్కూల్ ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే సైన్స్ యొక్క ప్రాధాన్యతను తెలుసుకునే విధంగా ఉపాధ్యాయులు బోధించాలని తెలిపారు. అనంతరం విద్యార్థులు తయారుచేసిన సైన్స్ నమూనాలను వీక్షించి, నమూనా వాటి పని చేసే విధానాన్ని విద్యార్థుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఒక విద్యార్థి సైన్స్ పట్ల నిత్యజీవితంలో విజ్ఞానాన్ని తెలుసుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ,విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఈఈఎల్ ఒలింప్ యాడ్ లో విజయకేతనం ఎగురవేసిన శ్రీ శ్రీనివాస స్కూల్.



**ధర్మవరం రూరల్ మార్చి 2 (సీమవార్త):** జిల్లా స్థాయిలో నిర్వహించిన ఈ ఈ ఎల్ ఒలింపు యాడ్ 2025-26 సంవత్సరములో పట్టణములోని శాంతినగర్ లో గల శ్రీ శ్రీనివాస స్కూల్ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారని హెడ్మాస్టర్ వెంకట పెరుమాళ్, డైరెక్టర్ యశ్వంత్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 1వ తేదీ అనంతపురంలోని ఏ బి సి స్కూల్లో నిర్వహించిన ఈ ఈ ఎల్ పోటీలలో తమ పాఠశాల విద్యార్థులు ఒకటవ తరగతి అబ్బాయి ఈక్షిత్ మొదటి బహుమతిని, వైష్ణవి రెండవ తరగతి ద్వితీయ బహుమతిని, దీక్షిత మూడవ తరగతి మొదటి బహుమతిని, అష్రాఫ్, కార్తికేయ నాలుగవ తరగతి ద్వితీయ స్థానమును, ఐదవ తరగతిలో హేమిక ద్వితీయ బహుమతులు సాధించి విజేతలుగా నిలిచారని తెలిపారు. ఈ సందర్భంగా హెడ్ మాస్టారు డైరెక్టర్లతోపాటు కరెస్పాండెంట్ వరలక్ష్మి, ఉపాధ్యాయ బృందం, పాఠశాల విద్యార్థులు అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

## పార్టీ బలోపేతానికి అంకితభావంతో కృషి చేస్తాను.. గుండగల నరేష్,బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు

ధర్మవరం రూరల్ మార్చి 2 (సీమవార్త):



శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు కుళ్లాయప్ప, బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన జిల్లా కమిటీ సమావేశంలో గుండెగల నరేష్ కుమార్ ధర్మవరం వాసికి బీజేవైఎం శ్రీ సత్య సాయి జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గుండగల నరేష్ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని కల్పించిన మంత్రి సత్య కుమార్ యాదవ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. భారతీయ జనతా పార్టీని బలోపేతం చేయాలన్న ఆశయంతో ఎల్లప్పుడూ మార్గ నిర్దేశం చేస్తూ అపారమైన సహకారం అందిస్తున్న హిందూ టైగర్ మంత్రి నియోజక వర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు కూడా వారు ధన్యవాదాలు తెలిపారు.

## మద్దనకుంటలో త్రాగునీటిఎద్దడిని నివారించండి



**అమరాపురం మార్చి 2 సీమవార్త:** మండల పరిధిలోని మద్దనకుంట గ్రామం నందు త్రాగునీటి ఎద్దడి గత 15 రోజులుగా నెలకొన్నట్లు గ్రామ మహిళలు కెంచమ్మ, రత్నమ్మ ,లింగమ్మ ,యశోదమ్మ, కాంతమ్మ ,మంజమ్మ ,మమత, దొడ్డక్క ,తిప్పక్క, శాంతమ్మ, సిద్దలింగమ్మ శంకరమ్మ మరియు స్థానిక నాయకులు యంజారప్ప, జి నాగరాజు, శివన్న, రామప్ప ,నాగప్ప తదితరులు పేర్కొన్నారు. ఉన్న రెండు బోర్ల మోటర్లు కాలిపోవడం ద్వారా కృత్రిమ త్రాగునీటి ఎద్దడి నెలకొనడంతో ట్యాంకర్ల ద్వారా త్రాగునీరుని తామే డబ్బులు పెట్టి తెచ్చుకొనే పరిస్థితి నెలకొన్నట్లు వారు పేర్కొన్నారు. సత్వరమే దీనిపై స్పందించిన అధికారులు, స్థానిక మాజీ సర్పంచ్ శకునప్ప, టిడిపి పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షుడు రఘు మాట్లాడుతూ గ్రామంలోని త్రాగునీటి ఎద్దడిని తక్షణం నివారించడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ఒక బోరుకు మోటర్ బిగించడం జరిగిందని, మోటర్ రిపేరీ చేయించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.

## విద్యుత్ షాక్ కు గురై బేల్దారి మృతి



**ధర్మవరం రూరల్ మార్చి 2 (సీమవార్త):** చెన్నైకొత్తపల్లి మండలం పల్లెన్నగారి పల్లి గ్రామానికి చెందిన బేల్దారి రామాంజనేయులు (42) సంవత్సరాలు తండ్రి లేట్ సుబ్బిరెడ్డి అను వ్యక్తి విద్యుత్ షాక్ తో సోమవారం మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు రామాంజనేయులు అదే గ్రామంలో నూతన ఇంటి నిర్మాణంలో భాగంగా సిమెంటు కలపడం కోసం నీళ్లు అవసరం అయ్యి కరెంటు మోటార్ ద్వారా నీళ్లు వేయాలని కరెంటు మోటార్ స్విచ్ వేస్తూ ఉండగా, ప్రమాదవశాత్తు కరెంటు షాక్ కు గురై అక్కడికక్కడే మృతి చెందారు. రామాంజనేయులు బేల్దారి పని చేసుకుంటూ జీవనం సాగించేవాడని అతనికి ఇద్దరు కొడుకులు , భార్య సరోజ ఉన్నారని తెలిపారు.

# ఐసిడిఎస్. పిడి అవినీతి పై పోరాటం.

- పోరాటం చేసే గొంతులను అణచివేస్తే ఉద్యమం మరింత ఉద్రుతం.
- బి ఎస్పి, జై భీమ్, ఎస్సి జన సంఘాల ఆగ్రహం.
- కుల సంఘాలను కలుపుకొని ఉద్యమాన్ని చేపడతాం.
- పీడీ పై ఫిర్యాదు చేస్తే ..ఆమెనే విచారణాధికారిగా నియమిస్తారా?
- అవినీతి అక్రమాల పిడిని వెంటనే సస్పెండ్ చేయాలి.
- బీఎస్పీ, జై భీమ్, ఎస్సీ జనసంఘ నాయకులు.



**ధర్మవరం మార్చి 02,సీమ వార్త :** శ్రీ సత్య సాయి జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ అవినీతి, అక్రమాలు కుల వివక్ష పై పోరాటం చేస్తుంటే వారి గొంతులను అణచివేయడానికి వారు ప్రయత్నిస్తే మా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసి కుల సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతంగా చేపట్టాల్సి వస్తుందని బీఎస్పీ జై భీమ్ ఎస్సీ జన సంఘం నాయకులు హెచ్చరించారు. బహుజన్ సమాజ్ పార్టీ, జై భీమ్ రావు భారత్ పార్టీ, ఎస్సీ జన సంఘం ఆధ్వర్యంలో పలు సంఘాలు, పలు పార్టీ నాయకులు కలిసి జిల్లా జాయింట్ కలెక్టర్ భరద్వాజ్ నీ కలసి పిడి వైఖరి,బి ఎస్పి పార్టీ నియోజకవర్గం ఇంచార్జి సాకే వినయ్ కుమార్ పై ఆరోపణలను నిరసిస్తూ సోమవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్సీ జన సంఘం కుళ్లాయప్ప ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్గా ప్రమీల బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి నిత్యం వివాదాస్పదరాలుగా నిలిచారన్నారు. కిందిస్థాయి సిబ్బంది పై పీడి వేధింపులుతో పాటు ఆమె చేస్తున్న అవినీతి అక్రమాలపై సాక్షాలతో సహా సాకే వినయ్ కుమార్ ప్రజా పరిష్కార వేదిక ద్వారా విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ విభాగానికి, పలు దఫాలుగా జిల్లా కలెక్టర్కు గ్రీవెన్స్ డే లో సమర్పించడం జరిగిందన్నారు. ఫిర్యాదును స్వయంగా విచారించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ, దానిని అదే ఉమెన్ డెవలప్మెంట్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ శాఖకు బదిలీ చేశారు. అనంతరం ఆర్జెడి కూడా విచారణ జరపకుండా పీడీ కే పంపడంతో ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులు తమపై వచ్చిన ఫిర్యాదును తామే విచారించుకోవడం వల్ల న్యాయం జరుగుతుందా! అని వారు ప్రశ్నించారు. ఫలితంగా పీడీ తప్పుడు నివేదికలు సమర్పించి గ్రీవెన్స్ను మూసివేయడం ప్రజాస్వామ్య విలువలను కాలరాసినట్లేనన్నారు. ఫిర్యాదు దారునికి తెలియకుండా దొంగ సంతకాలు సృష్టించడం, తప్పుడు సాక్షాలు జతచేయడం ద్వారా కేసును క్లోజ్ చేయడం జరిగినట్లు వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా బీఎస్పీ నాయకులు సాకే వినయ్ కుమార్ మాట్లాడుతూ, అవినీతి పై పోరాటం చేసే వారిపై పోలీస్ కేసులు పెట్టించే ప్రయత్నం సరైన ధోరణి కాదని పోరాటాలు చేయడం ప్రశ్నించడం అవినీతి గురించి మాట్లాడటం అది రాజ్యాంగం కల్పించిన స్వేచ్ఛ అన్నారు. తనపై అవినీతి ఎక్కడ నిరూపితమవుతుందోనన్న భయంతోనే పీడీ కలెక్టర్ మరియు ఎస్పీకి కంప్లైంట్ చేయడం జరుగుతోందని వారు విమర్శించారు. ఇటువంటి చర్యలు కొనసాగితే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని తెలిపారు. జై భీమ్ రావు భారత్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గట్టు రామాంజనేయులు మాట్లాడుతూ,ఐసిడిఎస్ పీడీ అవినీతిపై మాట్లాడినందుకు అదే కార్యాలయంలో పనిచేసిన డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ సుదీష్ వర్మను టర్మినేట్ చేయడం దుర్మార్గమని, ఆయనకు తిరిగి ఉద్యోగం ఇవ్వాలని జెసిని కోరామన్నారు. ఫిర్యాదును స్వతంత్రంగా విచారించకుండా అదే ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులకే పంపడం అంటే "దొంగ చేతికి తాళాలు ఇచ్చినట్టే" అని వారు విమర్శించారు. దొంగ సంతకాలు చేసి ఫోటోలు జతచేసి గ్రీవెన్స్ క్లోజ్ చేయడం న్యాయ వ్యవస్థను అవమానించే చర్య అని పేర్కొన్నారు. జిల్లా అధికారులైనా, రాష్ట్ర అధికారులైనా అవినీతి, వివక్ష చూపితే వదిలిపెట్టే ప్రసక్తి లేదన్నారు.ఈ కార్యక్రమంలో బియస్పాపి నాయకులు ఓం నాథ్, రాచర్ల నారాయణస్వామి, ఎస్సీ రాంప్రసాద్, జై భీమ్రావు భారత్ సురేష్, అశోక్ ముత్తన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వైపరిత్యాల వల్ల నష్టపోతున్న రైతులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలి డి ఎచ్ పి ఎస్ డిమాండ్



**మడకశిర మార్చి 2 సీమ వార్త.:** ప్రకృతి వైపరీత్యం, పిడుగుపాటు,ఆకాలావర్యం, అగ్ని ప్రమాదాల వల్ల నష్ట పోయిన రైతులను, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం ఆర్ హనుమంతు అన్నారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎండలు మండిపోతున్నాయనీ జిల్లా వ్యాప్తంగా అక్కడక్కడ అగ్ని ప్రమాదాలు వలన నష్టపోయిన నిరుపేద రైతులను నష్ట పరిహారం అందించి ఆదుకోవాలని కోరారు,వేసవి కాలం వచ్చిన నాటి నుండి అగ్ని ప్రమాదాలు వలన, విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వలన,పిడుగులు వడగండ్ల వాన వలన అనేక పండ్ల తోటలు,వాటిలో పాటు బిందు తుంపర సేద్య పరికరాలు కాలి బూడిద అయి పోతున్నాయనీ కానీ వాటికి పరిహారం వర్తింపు ప్రభుత్వ పాలసీలో లేదని తెలిసిందని, కానీ ప్రభుత్వం రైతు కష్టాన్ని చూడాలని వారి నష్టాన్ని ప్రభుత్వం పెద్దమనసుతో ఆలోచించి, రైతుకు యే చిన్న కష్టం కలిగినా ప్రభుత్వం ఆదు కుంటుందన్న నమ్మకాన్ని విశ్వాసాన్ని కలిగించాలన్నారు .అటువంటి రైతులకు ప్రత్యేక విపత్తుల నిర్వహణల చట్టం కింద నిధిని ఏర్పాటు చేసి ఉచిత బీమా సౌకర్యాన్ని ఏర్పాటు చేసి అటువంటి ప్రమాదాలు జరిగిన వెంటనే నష్టపరిహారం వచ్చే విధంగా ప్రత్యేక జీవో ని ఏర్పాటు చేయాలి అంతేకాకుండా పిడుగుల వలన మనుషులు మూగజీవాలు కూడా మరణించడం జరుగుతున్నది కానీ వాటికి కూడా పరిహారం అందడం లేదనీ అందుకోసం ప్రత్యేక విపత్తుల నిధిని ఏర్పాటు చేసి ప్రత్యేకంగా విపత్తుల నిర్వహణ కింద బడ్జెట్లో రూ 5000 కోట్ల రూపాయలు కేటాయించాలని డి ఎచ్ పి ఎస్ డిమాండ్ చేస్తున్నాం అన్నారు.

## తాలూర్లో సిలిండర్ పేలుడులో ఇల్లు ధ్వంసం: ప్రాణాలతో బయటపడిన కుటుంబ సభ్యులు



**బళ్లారి, మార్చి 2 సీమవార్త:** బళ్లారి జిల్లా సందూర్ తాలూకాలోని తోరంగల్లు సమీపంలోని తాలూర్ గ్రామంలోని ఒక ఇంట్లో గ్యాస్ సిలిండర్ పేలి, ఒక పెద్ద ఇల్లు కూలిపోయి, అనేక ఆస్తులు దెబ్బతిన్నాయి. అదృష్టవశాత్తూ, ఇంటి కుటుంబ సభ్యులు ఈ సంఘటన నుండి తప్పించుకున్నారు. పేలుడు శబ్దం విన్న పొరుగువారు మరియు గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. సుభాన్ సాబ్ ఈరోజు నింపిన సిలిండర్ను రెగ్యులేటర్కు కనెక్ట్ చేస్తున్నప్పుడు పిన్ ఫోర్స్ గ్యాస్ లీక్ కావడం వల్ల పేలుడు సంభవించిందని తెలిసింది. పొరుగువారు మాబుసాబ్ మరియు ఆసిఫ్ స్వల్పంగా గాయపడ్డారు మరియు సమీపంలోని జిందాల్ సంజీవిని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. తోరంగల్లు పోలీస్ స్టేషన్కు చెందిన పిఎస్ఐ రేవన సిద్ధప్ప సంఘటనా స్థలాన్ని సందర్శించి సంఘటనను పరిశీలించారు. కుటుంబ సభ్యుల నుండి సమాచారం పొందిన తర్వాత కేసు నమోదు చేస్తామని ఆయన తెలిపారు.

## తాగునీటి సమస్య పరిష్కారం





**మడకశిర మార్చి 2 సీమ వార్త** :మండల పరిధిలోని మెళవాయి గ్రామంలో తాగునిటీ సమస్య ను తీర్చిన శాసన సభ్యులు ఎమ్మెస్ రాజు , మాజీ శాసన మండలి సభ్యులు శ్రీ గుండుమల తిప్పేస్వామి. మెలవాయి గ్రామంలో తాగునిటీ సమస్య ఎక్కువ ఉన్నందున కొత్త బొరు, కొత్త మోటారు పంపు సెట్ బిగించి, కొత్తగా పైపు లైన్ వెయ్యించి తాగునిటీ సమస్య ను పరిస్కారం చేసినందుకు శాసన సభ్యులు, మాజీ శాసన మండలి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపిన ఆంధ్రప్రదేశ్ కుంచిటిగ వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మి నారాయణ , మాజీ సర్పంచ్ నారాయణ గౌడ్, సర్పంచ్ రంగనాథ్, బీజేపీ నాయకులు రాందాస్ రావు తెలుగు దేశం పార్టీ నాయకులు, ప్రజలు పాల్గొని హర్షం వ్యక్తం చేసారు.

## నేడు లేపాక్షి వీరభద్ర స్వామి ఆలయం మూత



**లేపాక్షి సిమా వార్త:** లేపాక్షి లో వెలసిన శ్రీ దుర్గా వీరభద్రస్వామి ఆలయం చంద్రగ్రహణం కారణంగా మంగళవారం ఉదయం 8 గంటల 30 నిమిషాలకు ఆలయానికి మూత వేస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎంహెచ్ నరసింహమూర్తి తెలిపారు. తిరిగి నాల్గవ తేదీ ఉదయం ఏడు గంటలకు ఆలయ శుద్ధి అభిషేకాలు నిర్వ హించిన అనంతరం యధావిధిగా భక్తుల కు స్వామివారి దర్శనం కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు.

## రోడ్డుపై ఉన్న మరుగుదొడ్డిని తొలగించండి ప్రభు!



**అమరాపురం మార్చి 2 సీమవార్త:** మండల పరిధిలోని తమ్మడేపల్లి పంచాయతీ కేంద్రంలోని తమ్మడేపల్లి సిద్దేశ్వర కాలోనిలో రోడ్డుపై హనుమంత రాయప్ప అనే వ్యక్తి మరుగుదొడ్డిని నిర్మించుకోవడం ద్వారా ప్రజలకు రోడ్డు సౌకర్యం లేక ఇబ్బంది తలెత్తినట్లు తమ్మడే పల్లి గ్రామ ప్రజలు జిటి అనిల్ కుమార్, సతీష్ ,అనిల్ ,విద్యాసాగర్, సిద్దేశప్ప, హనుమంతరాయలు సోమవారం ఎంపీడీవో రామారావుకు గ్రీవెన్స్ సెల్ సందర్భంగా వినతిని అందజేశారు. గతంలో కూడా రోడ్డుపై నిర్మించుకున్న మరుగుదొడ్డిని తొలగించాలని అధికారులకు వినతి అందించిన కూడా స్పందించలేదని వారు పేర్కొన్నారు. రోడ్డుపైనే బాత్రూం నిర్మాణం చేసుకోవడం ద్వారా కాలనీ వాసులు వెళ్లడానికి దారి లేని పరిస్థితి నెలకొన్నదని తక్షణం అధికారులు స్పందించి కాలనీ వాసులకు న్యాయం చేయాలని వారు కోరారు. దీనిపై స్థానిక ఈ ఓ ఆర్ డి మరియు గ్రామ కార్యదర్శి స్పందించి తక్షణం న్యాయం చేయాలని వారు కోరారు.

## కుయ్ కుయ్...ఎంత అరచినా దారేది.

... గోరంట్ల వీధుల్లో వాహనాల మధ్య ఇరుక్కుపోయిన అంబులెన్స్.

....పట్టణ రోడ్ల విస్తరణలో....గోరంట్ల గోడు పట్టేది ఎవరికీ.

.... స్థానిక ఎమ్మెల్యేలు మంత్రులు అవుతున్న... శాశ్వత అభివృద్ధికి దూరంగా గోరంట్ల.



**గోరంట్ల మార్చి 2 సీమ వార్త:** ప్రాణాపాయ స్థితిలోని వ్యక్తిని కాపాడాలని వేగంగా వెళుతున్న అంబులెన్స్ కి గోరంట్ల పట్టణ విధులు శాపంగా మారి పట్టణ నడిబొడ్డున సోమవారం రాత్రి అంబులెన్స్ ట్రాఫిక్ జామ్ లో ఇరుక్కుపోయి దాదాపు 20 నిమిషాలకు పైగా కుయ్ కుయ్ కుయ్ అంటూ ఆ ప్రాంతం దగ్గర ఇల్లేలా సైరన్ మోత మోగించిన ప్రయోజనం లేక దారి ఎవరు వదలక నిస్సహాయ స్థితిలో నిలిచిపోయింది అంబులెన్స్. కూటమి ప్రభుత్వం హయాంలో అనేక పట్టణాల్లో రోడ్ల విస్తరణ జరుగుతూ పట్టణాలు మరియు మండల కేంద్రాలు సుందరంగా ప్రజలకు సౌకర్య వంతంగా అభివృద్ధి చెందుతున్న దశలో గోరంట్ల కు మాత్రం ఓ శాపంలా రోడ్డు విస్తరణ పై పట్టించుకునే నాధుడే లేక వాహనదారులు ప్రాణాలు అరిచేతులు పెట్టుకుని గోరంట్ల ప్రధాన వీధుల్లో ప్రయాణం చేసే దుబ్బర పరిస్థితి నెలకొందని పట్టణ వాహన చోదకులు అభిప్రాయపడుతున్నారు. అయితే పెనుగొండ నియోజకవర్గం పరిధిలో గోరంట్ల మండలం ఉన్నప్పటికీ ఈ నియోజకవర్గంలో ఎవరు ఎమ్మెల్యేగా గెలిచిన వారికి క్యాబినెట్ మంత్రి పదవి లభించినప్పటికీ గోరంట్ల శాశ్వత అభివృద్ధి పై మాత్రం ఏ ఒక్కరు దృష్టిసారించకుండా తమ పబ్బం గడుక్కుంటున్నారని ఇంకెన్నాళ్లు గోరంట్లకు ఇలాంటి పరిస్థితి అని గగ్గోలు పెట్టే పరిస్థితి నెలకొన్నప్పుడు స్థానికుల అభిప్రాయం.

# టిడిపి తీర్థం పుచ్చుకున్న 25 వైసిపి కుటుంబాలు





-- వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యమైందన్న మంత్రి సవితమ్మ

**సోమందేపల్లి మార్చి 2 సీమ వార్త** :రాష్ట్రంలో కొనసాగుతున్న కూటమి ప్రభుత్వ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పెనుకొండ నియోజకవర్గ సోమందేపల్లి మండలంలోని నాగినాయన చెరువు గ్రామపంచాయతీ బుస్సయ్యగారి పల్లి గ్రామానికి చెందిన 25 వైసీపీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత & జౌళి శాఖల మంత్రి శ్రీమతి సవిత వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మంత్రి సవితమ్మ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా పెట్టుకుని పారదర్శక పాలన అందిస్తోందన్నారు. ముఖ్యంగా పెనుకొండ నియోజకవర్గంలో జరుగుతున్న రహదారులు, విద్యాసంస్థలు, వసతిగృహాలు, తాగునీరు, విద్యుత్ వంటి అభివృద్ధి పనడ

# బళ్లారిలో ఘనంగా శ్రీ రేణుకాచార్య జయంతి







– మహానుభావుడు శరణు రేణుకాచార్యుడు ప్రపంచ శాంతి సందేశాన్ని వ్యాప్తి చేశాడు: కె.ఇ. చిదానందప్ప

**బళ్లారి, మార్చి.02 సీమ వార్త:** జగద్గురు రేణుకాచార్య వీరశైవ మతానికి చెందిన గొప్ప శరణులు, గురువులలో ఒకరు. సిద్ధాంత శిఖామణి ద్వారా మానవాళికి విజయం అనే నినాదం ద్వారా ప్రపంచానికి ప్రపంచ శాంతి సందేశాన్ని అందించిన ఘనత వీరశైవ మతానికే దక్కుతుందని జిల్లా హామీ పథకం అమలు ప్రాధికార సంస్థ చైర్మన్ కె.ఇ. చిదానందప్ప అన్నారు. జిల్లా పరిపాలన, జిల్లా పంచాయతీ, కన్నడ -- సాంస్కృతిక శాఖ, మున్సిపల్ కార్పొరేషన్ సంయుక్తంగా ఆధ్వర్యంలో ఆదివారం నగరంలోని డాక్టర్ జోలదరాశి దొడ్డనగౌడ రంగ మదిర ఆడిటోరియంలో నిర్వహించిన శ్రీ జగద్గురు రేణుకాచార్య జయంతి ఆచరణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. భగవంతునికి మరియు భక్తునికి మధ్య ప్రత్యక్ష సంబంధాన్ని అందించడం ద్వారా లింగం యొక్క ప్రాముఖ్యతను ప్రబోధించిన గొప్ప ఆత్మ రేణుకాచార్య. శాస్త్రం లేని మతం గుడ్డిది; మతం లేని శాస్త్రం కుంటిది. వీరశైవ మతంలో శాస్త్రం, ఆచరణ రెండూ ఉన్నాయని ఆయన అన్నారు. పంచగణధీశ్వరుడు పరమాత్మ ఆదేశం మేరకు అవతరించి వీరశైవ మతాన్ని స్థాపించారు. జగద్గురు శ్రీ రేణుకాచార్యుడు అష్టకిరణ, పంచాచార, శతస్థల సూత్రాలను ప్రపంచానికి బోధించారని ఆయన అన్నారు. కాశీ నుండి లింగాన్ని తీసుకువచ్చి ఎద్దుపై ఊరేగించిన సందర్భాన్ని ఉదాహరణగా చెబుతూ, ప్రజలు ఎద్దుకు కాదు, దానిపై ఉన్న లింగానికి గౌరవం చూపించారని, లింగాన్ని ధరించడం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ, ప్రభుత్వం రేణుకాచార్య జయంతిని గౌరవ చిహ్నంగా జరుపుకుంటోందని అన్నారు.పూజనీయులైన శ్రీ చెన్నవీర మహాస్వామివారు ఆశీర్వదించి, మాట్లాడటం అనేది విజయం కాకూడదని, విజయాలు మాట్లాడాలని అన్నారు. మతం మనుగడ సాగించాలంటే, ఆచారం మరియు ఆచారాలు అవసరమని ఆయన చెప్పారు.

సమాజంలోని సీనియర్ నాయకుడు పల్లెడ పంపాపతి మాట్లాడుతూ, రేణుకాచార్యుడు గొప్ప దైవిక పురుషుడని అన్నారు. అటువంటి గౌరవనీయుడైన వ్యక్తి జన్మదినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జరుపుకోవడం మన కర్తవ్యమని ఆయన భావించారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలలో సాధించిన వారిని సత్కరించారు. సిద్ధాంత శిఖామణి పోటీలో గెలుపొందిన విద్యార్థులను అవార్డులతో సత్కరించారు.

**ఉత్సవ ఊరేగింపు:**

శ్రీ రేణుకాచార్య జయంతి సందర్భంగా నిర్వహించిన చిత్రపటం ఊరేగింపు ఆదివారం నగరంలో లింగాయతి ప్రజల భక్తి, ఆధ్యాత్మిక నినాదాలతో వైభవంగా జరిగింది. మునిసిపల్ కళాశాల మైదానం నుండి ప్రారంభమైన ఊరేగింపు, గడిగి చెన్నప్ప సర్కిల్- రైల్వే స్టేషన్ రోడ్డు- పాత జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు- హెచ్.ఆర్. గవియప్ప సర్కిల్ మీదుగా డాక్టర్ జోలదరాశి దొడ్డనగౌడ రంగ మందిరం వరకు కొనసాగింది.

ఈ సందర్భంగా, బళ్లారి తాలూకా గ్యారెంటీ యువజనల అమలు అథారిటీ చైర్మన్ గోనల్ నాగభూషణ్ గౌడ్, మున్సిపల్ కార్పొరేషన్ సభ్యురాలు సురేఖ మల్లన గౌడ్, కన్నడ మరియు సాంస్కృతిక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ బి. నాగరాజ్, సీనియర్ నాయకులు, సంఘం సభ్యులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## సిమెంట్ రోడ్లు వేయించిన టిడిపి సీనియర్ నాయకులు మాజీ సింగల్ విండో అధ్యక్షుడు బాగేపల్లి చలపతి.....





**తనకల్లు మర్చి 2 సీమ వార్త న్యూస్...:** తనకల్లు మండల పరిధిలోని కోటపల్లి పంచాయతీలోని గుట్ట మీద తండా,లో కదిరి నియోజకవర్గం శాసన సభ్యులు కందికుంట వెంటప్రసాద్ ఆదేశాల మేరకు మాజీ సింగల్ విండో అధ్యక్షుడు బాగేపల్లి చలపతి ఆధ్వర్యంలో సిమెంట్ రోడ్ వేపించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ సింగల్ విండో అధ్యక్షుడు బాగేపల్లి చలపతి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయములో రోడ్లు వేసిన పాపన పోలేదు అని గత ప్రభుత్వ పని తీరు పై మండిపడ్డారు.మా ప్రభుత్వం అధికారములోకి వచ్చిన వెంటనే అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దే అని అన్నారు. అభివృద్ధి అంటే తెలుగుదేశం, తెలుగుదేశం అంటే అభివృద్ధి అని అన్నారు. మన ఎమ్మెల్యే నియోజకవర్గం అభివృద్ధికోసం అహరహం శ్రమిస్తూ, నిరంతరం పేదల సేవకు కృషి చేస్తుండన్నారు. ఇటువంటి గొప్ప మనసున్న ఎమ్మెల్యే ఉన్న నియోజకవర్గం లో మనం పుట్టడం ఎన్నో జన్మల పుణ్యం అని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ముఖ్యమంత్రికి, ఎమ్మెల్యే కు టీడీపీ నాయకులకు తాండప్రజలు ధన్యవాదములు తెలియజేస్తూ, హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తండా ప్రజలు పాల్గొన్నారు.

## నూతన శోభ అలంకరణలో ధర్మవరం ఆర్టీసీ బస్టాండ్






**ధర్మవరం రూరల్ మార్చి 2 (సీమవార్త):** ప్రయాణికుల సేవలను మరింత ఆకర్షించేందుకు ధర్మవరం ఆర్టీసీ బస్టాండ్ డిపో మేనేజర్ సత్యనారాయణ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణమును, వివిధ గదులను నూతన పెయింటింగ్ తో నూతనంగా అలంకరింపజేశారు. అనంతరం డిపో మేనేజర్ మాట్లాడుతూ ఐదు లక్షల నిధులు ఖర్చుపెట్టి అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. ఆర్టీసీ బస్టాండ్ ప్రయాణికులను ఆకర్షించే విధంగా, మరిన్ని సేవలను అందించేలా కృషి చేస్తున్నామని తెలిపారు. పూల మొక్కలు, త్రాగునీరు, ఆర్వో వాటర్ క్యాన్స్, టాయిలెట్ మరమ్మత్తులు చేసి పరిశుభ్రంగా ఉంచడం జరిగిందన్నారు. అదేవిధంగా ఆర్టీసీ ఆవరణంలో ప్రయాణికులు వేచి ఉండుటకు గతంలో ఉన్న కుర్చీలను తొలగించి కొత్త కుర్చీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తదుపరి ఎండాకాలంలో దృష్టిలో ఉంచుకొని చల్లదనం కోసం ఫ్యాన్లు వినోదం కోసం టీవీలను కూడా అమర్చడం జరిగిందని తెలిపారు. ప్రయాణికులు సమాచారం కొరకు ఏఏ సేవలు ఎక్కడెక్కడ ఉన్నాయో తెలియజేయుటకు బోర్డులు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దాతల సహకారంతో చిన్న పిల్లలు ఉండు ప్రయాణికులు పాలిచ్చుటకు ప్రత్యేకంగా ఒక బేబీ ఫీడింగ్ రూమును కూడా ఏర్పాటు చేయడం (రోటరీ క్లబ్ ద్వారా) జరిగిందని తెలిపారు. ఆర్టీసీ సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు.

## స్త్రీశక్తి స్థలం ఆక్రమణ తహసీల్దార్‌కు వినతి



**టి.సుండుపల్లి, మార్చి 2 సీమ వార్త:** సుండుపల్లి మండల మహిళా సమాఖ్యకు స్త్రీశక్తి భవనం నిర్మాణం కోసం 2018లో 18 సెంట్ల స్థలాన్ని కేటాయించినట్లు సభ్యులు తెలిపారు. కేటాయించిన స్థలంలో భవనం నిర్మాణం పూర్తయ్యిందని, అయితే మిగిలిన స్థలాన్ని కొందరు వ్యక్తులు తమ పలుకుబడిని ఉపయోగించి ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో స్త్రీశక్తి భవనానికి కేటాయించిన మొత్తం 18 సెంట్ల స్థలానికి సర్వేయర్ ద్వారా హద్దులు గుర్తించి రక్షణ కల్పించాలని కోరుతూ తహసీల్దార్ మహబూబ్ చాంద్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు, కార్యదర్శి, కోశాధికారి తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ క్లినిక్ లో ఫిర్యాదు



**లేపాక్షి సీమ వార్త :** లేపాక్షి సిరివరం గ్రామానికి చెందిన ఓ రైతు సర్వేనెంబర్ క్లాసిఫికేషన్ అన్లాక్ పొరపాటున వెబ్ ల్యాండ్ అడంగల్ నందు ఉన్నందున భూ సమస్యను పరిష్కరించాలని సోమవారం సత్యసాయి జిల్లా కలెక్టరేట్లో నిర్వహించిన రెవెన్యూ క్లినిక్ నందు జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజకు ఫిర్యాదు చేశారు. అందించిన జేసి తహసిల్దార్ కార్యాలయం నుంచి నివేదిక పంపి రెవెన్యూ డిజిటల్ అధికారి వెంటనే పట్టా మంజూరు చేయుటకు ఉత్తరం మంజూరు చేశారు అన్నారు. వెంటనే అడంగల్ సవరణ చేసి ఆన్లైన్ రిప్లై నందు సవరణ చేసి ఫిర్యాదుదారు చౌడమ్మకు జాయింట్ కలెక్టర్, ఆర్డీవో చేతుల మీదుగా ఆన్లైన్ పత్రాన్ని అందించడం జరిగింది. పరిష్కరించిన జాయింట్ కలెక్టర్కు చౌడమ్మ ధన్యవాదాలు తెలిపారు.

## ఒత్తిడిని జయించాలంటే ధ్యానం తోనే సాధ్యం.

.....మాజీ సిబిఐ జేడి వీవీ లక్ష్మీనారాయణ.

.....ఇషా ఇన్నర్ ఇంజనీరింగ్ ప్రోగ్రామ్ని సద్వినియోగం చేసుకోండి..

.... ఆకుల రాఘవేంద్ర తో కలిసి పోస్టర్లు విడుదల చేసిన జేడీ లక్ష్మీనారాయణ.



**అనంతపురం మార్చి 2 సీమ వార్త:** ఇన్నర్ ఇంజనీరింగ్ పోస్టర్ ను మాజీ సిబిఐ జెడి లక్ష్మీనారాయణ , ఆకుల రాఘవేంద్ర తో కలిసి ఇన్నర్ ఇంజనీరింగ్ పోస్టర్ ను ఆవిష్కరించరించడం జరిగింది. ఈ సందర్భంగా జేడీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఒత్తిడిని జయించాలంటే ధ్యానం తోనే సాధ్యమని, ధ్యానం యోగాను ఈ షా ఫౌండేషన్ వారి నిర్వహిస్తున్న ఇన్నర్ ఇంజనీరింగ్ ను సద్విని చేసుకోవాలని కోరారు. జరుగును అని ఇషా వాలెంటీర్ రవితేజ తెలియ చేసారు. ప్రఖ్యాత అంతర్జాతీయ సంస్థ ఈశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మన అనంతపురం నగరంలో మార్చి 4 న నుంచి ఈశా ఫౌండేషన్ ఇన్నర్ ఇంజనీరింగ్లి క్లాసులు అనంతపురం లో డ్రిమిట్ డూ ఇట్, గుత్తి రోడ్డు లో ఉదయం 6.00 శీ 7.00 మరియూ సయంత్రం 6.00 శీ 7.00లి ఇన్నర్ ఇంజనీరింగ్ అనే పరిచయం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఈశా వాలంటీర్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఇన్నర్ ఇంజనీరింగ్ అనేది సద్గురు రూపకల్పన చేసిన ఒక పరివర్తన కార్యక్రమం అని ఇందులో సులభమైన యోగ సాధనలు, సెషన్లు, సద్గురు సూచనలతో రూపొందించిన ప్రక్రియలు ఉంటాయన్నారు. శాంభవి మహాముద్ర క్రియ అనే శక్తివంతమైన 21 నిమిషాల శాంభవి మహాముద్ర అనే క్రియ యోగ సాధన ఉంటుందన్నారు దీనివలన వత్తిడి,భయం ,అలర్జీ, బీపీ , ఆందోళన ఉపశమనం కలుగును మరియు చాలా ఉపయోగములు కలవు వివరాలకు 7981757532/ 7795228317 ఫోన్ చేయొచ్చున్నారు.

## నేను క్షేమంగా ఉన్నాను, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదు; దుబాయ్ నుంచి ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి




**బళ్లారి, మార్చి 2 సీమవార్త:** బళ్లారి నగరానికి చెందిన నా స్నేహితులు మరియు శ్రేయోభిలాషులు నాకు ఫోన్ చేసి, నేను ఎటువంటి విమానాలు లేకుండా దుబాయిలో చిక్కుకుపోయానని ఆరా తీస్తున్నారు. నేను నా కుటుంబంతో కలిసి యుఎఇలో సురక్షితంగా ఉన్నాను. నా అభిమానులు మరియు శ్రేయోభిలాషులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నగర ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి వీడియోను షేర్ చేశారు.ఆయన స్వయంగా ఒక వీడియో విడుదల చేసి, ఇరాన్, ఇజ్రాయెల్ మరియు యునైటెడ్ స్టేట్స్ మధ్య జరుగుతున్న దాడుల కారణంగా, ఇరాన్ తన వైమానిక ప్రాంతాన్ని మూసివేసిందని, దీని కారణంగా విమానాలు రద్దు చేయబడ్డాయని, మేము దేశానికి తిరిగి రాలేకపోయామని అన్నారు. మాకు తెలిసిన సమాచారం ప్రకారం, త్వరలో విమానాలు తిరిగి ప్రారంభమవుతాయని తెలిసిన వెంటనే మేము దేశానికి తిరిగి వస్తాము. నాతోపాటు మన బళ్ళారి నగరం నుండి సుమారు 35 మంది పర్యటన కోసం యుఎఇకి వచ్చారు. వారు కూడా నన్ను సంప్రదిస్తున్నారు. ఈ పర్యాటకులందరి పేర్ల జాబితాను భారత రాయబార కార్యాలయానికి పంపాను, వారి కోసం భోజనం, వసతి ఏర్పాట్లు చేశాం ఇందుకోసం నా తరపున ఇప్పటికే వారికి సేవలు అందించేందుకు స్నేహితుల్ని పంపాను. వీలైనంత త్వరగా అందరూ సురక్షితంగా భారతదేశానికి వస్తామని ఆయన వీడియోలో తెలిపారు.

## ఆశా వర్కర్ సరస్వతి ఫ్యామిలీకి ఆర్థిక సాయం.

.... రూ,10 వేలు అందించిన. డా. బత్తల హరిప్రసాద్..





**కదిరి మర్చి 2 సీమవార్త న్యూస్..:** కదిరి మండల పరిధిలోని కుమ్మరవండ్లపల్లి పంచాయితీ , నందు చర్చి విధి నందు నివాసం ఉన్న ఆశా వర్కర్ సరస్వతి గారు అనారోగ్యం తో మృతి చెందారని సరస్వతి గారి కుటుంబ సభ్యులు డా.బత్తల హరిప్రసాద్ ,వైసిపి రాష్ట్ర బీసీ విభాగం ఉపాధ్యక్షులు గారికి తెలియజేయడంతో వెంటనే స్పందించి వారి తండ్రి మాజీ సర్పంచ్.బత్తల. వెంకటరమణ చేత ఆశా వర్కర్ సరస్వతి గారి దహన సంస్కారాలు కోసం 10,000/- పదివేలు రూపాయలు వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు.

# నేడు మారెమ్మ గుడి లో...
# కైవారం తాతయ్య జయంతి వేడుకలు.

.... బలిజ సంఘ నేత కట్లు మిషన్ గంగాధర్ దంపతులచే కార్యక్రమాలు.

.... వేడుకల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపు.



**గోరంట్ల ఫిబ్రవరి 2 సీమ వార్త.:** గోరంట్ల పట్టణంలోని గుమ్మయ్య గారి పల్లి గ్రామంలో గల మారెమ్మ ఆలయంలో నేడు మంగళవారం కైవారం తాతయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు బలిజ సంఘం నేత కట్లు మిషన్ గంగాధర్ తెలిపారు. ఈ సందర్భంగా మూడవ తేదీన మారెమ్మ ఆలయంలో కైవారం తాతయ్య జయంతిని పురస్కరించుకొని మహిళలకు పసుపు కుంకుమ జాకెట్లు, పురుషులకు కాషాయ కండువాలు పంపిణీ అనంతరం ఆలయ ప్రాంగణము లో భక్తాదాలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలకు కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పాల్గొని భగవంతుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

## 3 కోట్లతో హాస్టళ్లకు కొత్త శోభ..!!

-మొదటిపేజీ తరువాయి

చేశామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వం 'నాడు-నేడు' పేరుతో దోపిడీ చేసిందని, టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత మిగిలిన పనులన్నీ పూర్తి చేశామని పేర్కొన్నారు. ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, మండల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొత్తచెరువు మండలంలో
# సుడిగాలి పర్యటన చేసిన పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే

-- పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి





**జిల్లా బ్యూరో పుట్టపర్తి మార్చి02 (సీమవార్త) :-** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్న ప్రతి ఒక్క కార్యకర్త కుటుంబానికి వైకాపా ఎల్లప్పుడు అండగా ఉంటుందని పుట్టపర్తి మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి భరోసా కల్పించారు. సోమవారం కొత్తచెరువు మండలంలో సుడిగాలి పర్యటన చేసి పలు కుటుంబాలను ఆయన పరామర్శించారు. కొడపగాని పల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రఘునాథ రెడ్డి మృతి చెందిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే నారేపల్లికి చెందిన తలారి చెన్నయ్య ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అదే గ్రామానికి చెందిన నారాయణ ప్రమాదవశాత్తు గాయపడిన విషయం తెలుసుకొని వారి ఇంటి దగ్గరికి వెళ్లి నారాయణను పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా కొత్తచెరువు మండల మాజీ కన్వీనర్ నారేపల్లి జగన్మోహన్ రెడ్డి భార్య కృష్ణవేణమ్మ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని ఆమెను పరామర్శించారు. కదిరేపల్లికి చెందిన ఎం చిన్న చెన్రాయుడు,కేశప్ప అన్నదమ్ముల ఇల్లు ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో పూర్తిగా కాలిపోయి నిరాశ్రయులైన విషయం తెలుసుకొని వారి ఇంటి దగ్గరికి వెళ్లి పరామర్శించి తక్షణం కొంత ఆర్థిక సహాయం అందించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన టి చెన్నప్ప రాజప్ప నరేష్ లో అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు.

అలాగే బండమీద పల్లికి చెందిన మాజీ సింగిల్ విండో డైరెక్టర్ బాలాంజనేయులు అనారోగ్యంతో బాధపడుతుంటే అతని ఇంటికి వెళ్లి పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అదే గ్రామానికి చెందిన మానేని పెన్ రాయుడు పైన టిడిపి అక్రమ కేసులు బనాయించడంతో అతని ఇంటికి వెళ్లి పరామర్శించి వారికి వైసీపీ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తో పాటు పలువురు వైసీపీ ప్రజా ప్రతినిధులు,నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భారత్ నుంచి 180కి పైగా విమానాలు రద్దు

ఇజ్రాయిల్, అమెరికా దేశాలు సంయుక్తంగా ఇరాన్‌పై యుద్ధం ప్రకటించడంతో పశ్చిమ ఆసియా గగనతలం అల్లకల్లోలంగా మారింది. ఇరు దేశాల మధ్య దాడులు, ప్రతిదాడులు పెరగడంతో శనివారం ఒక్కరోజే భారత్ నుంచి పశ్చిమ ఆసియా దేశాలకు వెళ్లాల్సిన సుమారు 180కి పైగా విమాన సర్వీసులు రద్దయ్యాయి. గగనతలం మూసివేత, భద్రతా కారణాల దృష్ట్యా భారతీయ విమానయాన సంస్థలు కీలక నిర్ణయం తీసుకున్నాయి. దేశీయ విమానయాన దిగ్గజాలు తమ సర్వీసులను పెద్ద ఎత్తున నిలిపివేశాయని తెలుస్తోంది. ఇండిగో అత్యధికంగా సుమారు 72 విమానాలను రద్దు చేసింది. ఇరాన్ మీదుగా గగనతల ఆంక్షలు ఉండటంతో అర్ధరాత్రి వరకు అన్ని సర్వీసులను నిలిపివేస్తున్నట్టు ప్రకటించింది. ఎయిర్ ఇండియా దాదాపు 31 సర్వీసులను రద్దు చేసింది. దుబాయ్, దోహా, రియాద్, జెద్దా వంటి నగరాలకు వెళ్లాల్సిన విమానాలు ఇందులో ఉన్నాయి. గల్ఫ్ దేశాలకు ప్రధాన ఆపరేటర్ అయిన ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ పశ్చిమ దిశగా వెళ్లే అన్ని

# "చెప్పిడే"... మా గుండె చప్పుడు.







.....చప్పిడి నాయకత్వంలో అధిక సంఖ్యలో తెలుగు తమ్ముళ్లు

**టి. సుండుపల్లి, మార్చి 2 సీమ వార్త.:** రాజంపేట పార్లమెంటు అధ్యక్షుడిగా సుగవాసి ప్రసాద్ బాబు ప్రమాణ స్వీకారం మహోత్సవానికి రాష్ట్ర కార్యదర్శి మహేష్ నాయుడు మరియు మండల అధ్యక్షుడు రమేష్ నాయుడు నాయకత్వంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నుండి ప్రారంభమైన భారీ ర్యాలీ జై తెలుగుదేశం పార్టీ నినాదాలతో సుండుపల్లి పసుపు మయం అయ్యింది. కార్యకర్తలు పెద్ద ఎత్తున చేరుకుని ఉత్సాహంగా నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు. యువత, మహిళలు, నాయకులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా చప్పిడి మహేష్ నాయుడు మాట్లాడుతూ, సుగవాసి ప్రసాద్ బాబు నాయకత్వంలో రాజంపేట పరిధిలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దుద్దుకుంటను.. సన్మానించిన గంగాద్రి

....పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తామని హామీ



**పుట్టపర్తి ఫిబ్రవరి 2 సిమవార్త:** పుట్టపర్తి పట్టణంలో ఉన్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం రాజకీయంగా ప్రాధాన్యత కలిగిన కార్యక్రమం జరిగింది.వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన పుట్టపర్తి రూరల్ మాజీ కన్వీనర్ గెనికాని గంగాద్రి,మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ని వైఎస్ఆర్సీపీ శ్రేణులతో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా గంగాద్రి మాట్లాడుతూ పార్టీ అధినేత తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని స్పష్టం చేశారు.రాష్ట్ర స్థాయిలో బీసీ వర్గాల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడమే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు.పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి,నాయకత్వం సూచించిన మార్గంలో నడుచుకుంటూ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ప్రజల సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని,బీసీ వర్గాల అభ్యున్నతికి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని భావిస్తున్నట్లు వెల్లడించారు.మాజీ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి గంగాద్రిని అభినందిస్తూ, రాష్ట్ర స్థాయిలో బాధ్యతలు స్వీకరించడం గర్వకారణమని పేర్కొన్నారు.జిల్లా స్థాయిలో పార్టీ నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు.బీసీ వర్గాల ప్రాధాన్యతను గుర్తించి పార్టీ అధిష్ఠానం తీసుకున్న ఈ నిర్ణయం సరైన దిశలో ఉన్నదని అభిప్రాయపడ్డారు.గంగాద్రి కుటుంబం కూడా ప్రజాసేవలో విశేష అనుభవం కలిగి ఉందని ఈ సందర్భంగా నాయకులు గుర్తుచేశారు.ఆయన సతీమణి గెనికాని లక్ష్మీనరసమ్మ ఇప్పుడా మాజీ చైర్మన్ గా, ప్రస్తుత త జెడ్పిటిసి సభ్యురాలిగా పనిచేసి గ్రామీణాభివృద్ధికి కృషి చేసి స్థానిక సంస్థల స్థాయిలో చేపట్టిన అభివృద్ధి పనులు ప్రజల్లో మంచి పేరు తెచ్చిపెట్టాయని పార్టీ నాయకులు తెలిపారు.ఈ భేటీలో స్థానిక నాయకులు,కార్యకర్తలు పాల్గొని గంగాద్రికి శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శిగా గంగాద్రి నియామకం పార్టీకి మరింత బలం చేకూరుస్తుందని కార్యకర్తలు విశ్వాసం వ్యక్తం చేశారు.రాబోయే రోజుల్లో బీసీ వర్గాల సాధికారత,సామాజిక న్యాయం అంశాలపై పార్టీ తరఫున చురుకైన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.పార్టీ ఆదేశాలకు కట్టుబడి ప్రజల సేవలో ముందుండే సంకల్పాన్ని గంగాద్రి మరోసారి స్పష్టంచేయడం కార్యకర్తల్లో ఉత్తేజాన్ని నింపింది.

ఫోటో రైటప్ పిటిపి.మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిని ఘనంగా సన్మానిస్తున్న రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గంగాద్రి దంపతులు.

## వైసీపీవి రౌండ్ టేబుల్ డ్రామాలు...
# సీమ ద్రోహి జగన్..!!

.....రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఫైర్

రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ నిలిచిపోవడానికి ప్రధాన కారణం జగనే.

......ఆనాడే ఇదే విషయమై వైసీపీ శ్రేణులు నిలదీయాల్సింది..

...అసెంబ్లీలో ప్రజా సమస్యలపై చర్చకు రమ్మంటున్నాజగన్ బ్యాచ్ రావడం లేదు.

సభ నుంచి భయపడి పారిపోతున్నారు.

సీమ అభివృద్ధికి సీఎం చంద్రబాబు రేయింబవళ్ల కృషి : మంత్రి సవిత



**పెనుకొండ మార్చి 2 సిమవార్త :** 'కమిషన్ల పేరుతో దోచుకోవడానికే రాయలసీమ ఎత్తిపోతల పథకం నిర్మాణానికి జగన్ తెర తీశాడు... ఎన్జీటీ అడ్డుకోవడంతో ఆ కుట్ర విఫలమైంది... 2020 అక్టోబర్ లో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ నిలిపేయాలంటూ ఎన్జీటీ స్టే ఇస్తే, ఆ తరవాత మూడేళ్ల పాటు అధికారంలో ఉన్న జగన్ ఆ ప్రాజెక్టు గురించి ఎందుకు పట్టించుకోలేదు.... ఇదే విషయమై ఆనాడే జగన్ ను వైసీపీ శ్రేణులు నిలదీసి ఉంటే... రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తయ్యి ఉండేది..' అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ నిలిచిపోవడానికి ముమ్మాటికీ జగనే కారణమని, రౌండ్ టేబుళ్ల సమావేశాలంటూ ఇప్పుడు వైసీపీ శ్రేణులు చేస్తున్నదంతా డ్రామాలేనని విమర్శించారు. రాయలసీమను అన్ని రంగాల్లోనూ ముందంజలో ఉండేలా సీఎంచంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ క్యాంపు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి సవిత మాట్లాడారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పేరుతో వైసీపీ నాయకులు, కార్యకర్తలు డ్రామాలు ఆడుతున్నారన్నారు. వారి రౌండ్ టేబుళ్ల సమావేశాల డ్రామాలు ప్రజలు గుర్తించారని, వైసీపీ కుట్రలను పట్టించుకునే పరిస్థితుల్లో లేరని అన్నారు. కమిషన్ల కక్కుర్తి కోసం ఎటువంటి అనుమతులు లేకున్నా, రాయలసీమ ఎత్తిపోతల పథకానికి తన హయాంలో జగన్ ప్రారంభానికి సిద్ధమయ్యారన్నారు. తెలంగాణాలో అధికారంలో ఉన్న ఆనాటి బీఆర్ఎస్ నాయకులు ఎన్జీటీకి వెళ్లడంతో, ఎత్తిపోతల పథకానికి కోర్టు అడ్డు చెబుతూ, ప్రాజెక్టు పనులు నిలిపేయాలని 2020న ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. దీంతో రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ఎక్కడవక్కడ నిలిచిపోయాయన్నారు. కోర్టు ఉత్తర్వుల తరవాత జగన్... రాష్ట్రంలో మరో మూడేళ్లు అధికారంలో ఉన్నారన్నారు. కనీసం ఆయన రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ప్రారంభానికి ఎటువంటి చర్యలూ తీసుకోలేదని మంత్రి సవిత విమర్శించారు.

**ఆనాడే జగన్ ను నిలదీసి ఉండాల్సింది...**

జగన్ అవినీతి, అసమర్థ నిర్ణయాల వల్ల రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ నిలిచిపోయిందన్న విషయం అందరికీ తెలిసిందేనని మంత్రి సవిత గుర్తు చేశారు. ఇదే విషయమై ఆనాడే జగన్ ను రాయలసీమ ప్రాంతానికి చెందిన వైసీపీ నాయకులు నిలదీయాల్సి ఉండాల్సిందన్నారు. జగన్ తీరుతో రాయలసీమ ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఆనాడు పట్టించుకోవడం మానేసి, ఇప్పుడు రౌండ్ టేబుల్ సమావేశాలంటూ డ్రామాలు ఆడుతున్నారన్నారు. వైసీపీ నాయకుల చేష్టలను ప్రజలు పట్టించుకునే పరిస్థితుల్లో లేరన్నారు. జగన్ రాయలసీమ ద్రోహి అని మంత్రి సవిత తీవ్రంగా మండిపడ్డారు. ప్రస్తుతం రాయలసీమకు తాగు, సాగునీరందించిన ఘనత సీఎం చంద్రబాబుదేనన్నారు. వైసీపీ నాయకుల పొలాలకు నీరు వస్తుందంటే అది కూడా సీఎం చంద్రబాబు చలవేనని మంత్రి సవిత స్పష్టంచేశారు.

**సీఎం చంద్రబాబుతోనే రాయలసీమ అభివృద్ధి...**

రాయలసీమను అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చేయాలని సీఎం చంద్రబాబునాయుడు రేయింబవళ్లు కృషి చేస్తున్నారని కొనియాడారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా 2014-19 మధ్య రాయలసీమ తాగు, సాగునీటి ప్రాజెక్టుల కోసం రూ.12,441 కోట్లు వెచ్చించారని మంత్రి సవిత గుర్తు చేశారు. తరవాత వచ్చిన జగన్ ... అయిదేళ్లలో కేవలం రూ.2,011 కోట్లు మాత్రమే ఖర్చు చేశాడన్నారు. తిరిగి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే, రాయలసీమ ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. రూ.3,870 కోట్లతో హంద్రీ-నీవా కాలువను అభివృద్ధి కుప్పం వరకూ సాగు నీరందించామన్నారు. రాయలసీమను హార్టీకల్చర్, పారిశ్రామిక, పర్యాటక హబ్ గా అభివృద్ధి చేస్తున్నామన్నారు. దేశంలోకి వచ్చే విదేశీ పెట్టుబడుల్లో అత్యధిక శాతం ఏపీకే తరలొస్తున్నాయన్నారు. ఇందుకు కారణం సీఎం చంద్రబాబు విజనేనని మంత్రి సవిత కొనియాడారు.

**చర్చకు భయపడి పారిపోతున్న వైసీపీ**

ప్రజా సమస్యలపై చర్చకు రావాలని సవాల్ విసురుతున్నా జగన్ గాని, ఆయన పార్టీ నేతలు పట్టించుకోవడం లేదని మంత్రి సవిత మండిపడ్డారు. వైసీపీ అయిదేళ్ల కాలంలో జరగని అభివృద్ధి కూటమి ప్రభుత్వం వచ్చిన 20 నెలల కాలంలో చేపట్టామని తెలిపారు. కూటమి ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, అసెంబ్లీకి రావాలని, పద్ధతిగా మీకు రావాల్సిన సమయం కేటాయిస్తామని చెప్పినా వైసీపీ నేతలు శాసనసభకు రావటంలేదన్నారు. శాసనమండలికి వస్తున్నా సభ జరగనీయకుండా, క్షుద్ర రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రతి అంశంపైనా చర్చకు సిద్ధంగా ఉన్నామని చెప్పినా, భయపడి సభ నుంచి పారిపోతున్నారని వైసీపీ ఎమ్మెల్సీలపై మంత్రి మండిపడ్డారు. 2026-27 నూతన బడ్జెట్ లో బీసీలకు అధిక ప్రాధాన్యం కలిగించేలా కేటాయింపులు చేశారన్నారు. తమది బీసీల పక్షపాతి ప్రభుత్వమని మంత్రి సవిత స్పష్టం చేశారు.